## ఘనంగా ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు





పీలేరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః

రాజంపేట ఎంపీ, పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కలికిరి ఎంపీడీఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి దాదాపు 60 మంది రక్తదానం చేసి అనంతరం కేకు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. యువత అదిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముస్లీం మైనారిటీ సోదరులు వేంపల్లె బావాజీ, ఫయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 12 సెప్టెంబర్ 2023


## బాధ్యతలు చేపట్టిన జిల్లా నూతన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప క్రైం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా విధులు నిర్వ హిస్తా నని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. సోమ వారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడే విషయంలో రాజీ ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత వహిస్తున్న మహిళా భద్రత, అసాంఘిక శక్తుల నిర్మూలన, సిటిజన్ చార్ట్ అమలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, సైబర్ నేరాల కట్టడితో పాటు పెండింగ్ కేసుల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా తనను నేరుగా కానీ, స్పందనలో కానీ సంప్రదించవచ్చన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సమిష్టిగా ముందుకు వెళ్తామని తెలిపారు. సీఎం జిల్లాలో విధులు నిర్వర్తించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. అనంతరం అదనపు ఎస్పీ అడ్మిన్ తుషార్ డూడి, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్‌వీ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, సభ్యులు స్వాగతం పలికారు. ఎస్బీ సీఐలు, అశోక్‌రెడ్డి, వెంకట కుమార్, ఆర్ఐలు సోమశేఖర్ ఎస్పీని గౌరవంగా కలిశారు.

## నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



మైదుకూరు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మైదుకూరు పట్టణంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎం.పీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందించామని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో 15కోట్ల రూపాయలతో డ్రైనేజీ నిర్మిం చామని, 7కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు,30 పడకల ఆసుపత్రి ప్రారంబిం చామని, వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేపించామన్నారు. పాలిటెక్నిక్ కళాశాలను 6(బ్రాంచ్‌లతో 32 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేయ బోతున్నామన్నారు, ఇప్పటికే కాలేజీ ప్రారంభించమన్నారు.డిగ్రీ కళాశాలకు 5ఎకరాల స్థలాన్ని కేటాయించామని 19 కోట్ల రూపాయలతో కడప రోడ్డును 4 రోడ్డులుగా వెడల్పు చేసి మధ్యలో లైట్స్ వేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వంలో అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ జరగ లేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మైదుకూరు మున్సిపాలిటీలో అవినీతి జరిగి అధికారులు జైలు పాలయ్యారని మరుగుదొడ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు బిల్లులు పెట్టుకున్నరన్నారు. టిడిపి ప్రభుత్వంలో అవినీతి జరిగింది కాబట్టే ఈ రోజు చంద్రబాబు జైలు పాలయ్యాడన్నారు. చంద్రబాబు పోలీస్ అధికారులపై ఆరోపణలు చేస్తున్నారు. ఇదే పోలీసు అధికారులు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా పనిచేశారని అలాంటి అధికారులనే నిందించడం సభబెనా అని అడి గారు. నారాలోకేష్ బహిరంగ సభలో మాట్లాడుతూ ఎవరి మీద అయితే ఎక్కువ క్రిమినల్ కేసులు ఉంటాయో వారికి పదవులు కట్టబెడతానం టున్నమాట ప్రజలు గమనిస్తున్నా రని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్య మంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, వైయస్సార్సీపీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పల్లెబోతుల కిర ణ్మయి, మండల వైస్ ప్రెసిడెంట్ ఉటుకూరు రఘురామిరెడ్డి, అట్లూరి సుబ్బారెడ్డి, వీరనారాయణరెడ్డి, రామ గోవిందరెడ్డి తదితర వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పీలేరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః

పట్టణంలో అట్టహాసంగా రాజంపేట ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. స్థానిక మదనపల్లె టర్నింగ్ నందు జడ్పీటీసీ ఏటీ రత్న శేఖర్‌రెడ్డి వైఎస్ ఎంపీపీ హరిత వెంకటరమణ, సూరి, ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీసు ఎదురుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్ ఆధ్వర్యంలో నాలుగురోడ్ల కూడలిలో అన్నమయ్య జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యులు షేక్ సాకీర్, సచివాలయం 2 కన్వీనర్ సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో యల్లమంద కూడలిలో చైతన్య ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆనందోత్సవాల మధ్య టపాసాల మోతతో యువత కేరింతలతో అట్టహాసంగా జరిగాయి. పై కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు జీవి.శ్రీనాధరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి రాజకీయ చతురుడు, తండ్రికి తగ్గ తనయుడు అని కొనియాడారు. పెద్దిరెడ్డి కుటుంబానికి పీలేరు నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ద ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివద్ధికై పెద్దిరెడ్డి కుటుంబం కషిచేస్తుందన్నారు. భవిష్యత్తులో మిథున్‌రెడ్డి అనేక పదవులు పొంది అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడా నికి ప్రతి ఒక్కరు కషిచేయాలని పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో సర్పంచి



డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ ఏటి రత్నశేఖర్‌రెడ్డి, వేర్‌హౌస్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగరాజమ్మ, ఎంపీ వెంకటమిథున్‌రెడ్డి వీఆర్వో ఉదయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, డైరెక్టర్ మునీంద్ర(కాలనీచిన్న) మాజీ సర్పంచి ఏఎస్. హుమయూన్, షబ్బీర్, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాయలసీమ కోఆర్డినేటర్ సుంకర చక్రదర్(చక్రి) విద్యార్థి నాయకుడు నరేష్, వార్డు సభ్యులు ఏఎస్. హబీబ్, ఆబిద్, వైసీపీ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శాంతియుతంగా బంద్ నిర్వహించిన టిడిపి నాయకులు

లక్కిరెడ్డిపల్లె, సెప్టంబర్11,ప్రభాత వార్త:

### చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తాడు... రమేష్‌కుమార్‌రెడ్డి

అక్రమ లరెస్టులు ఆపలేరు, న్యాయం గెలుస్తంది చంద్రబాబు నాయుడు బయటకు వస్తాడని రాయచోటి టిడిపి ఇన్‌చార్జి రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సందర్భంగా రెండవ రోజు సోమవారం రవేష్‌కుమార్ రెడ్డి ని లక్కిరెడ్డి పల్లె పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణంలో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేవలం కక్ష సాధింపు చర్యగా నారా చంద్రబాబును నాయుడు ను అరెస్టు చేశారని తెలిపారు. హై ప్రొఫైల్ సెక్యూరిటీ ఉన్న వ్యక్తిని కక్ష గట్టి అరెస్టు చేశారన్నారు. 2011లో నిర్ధోసి కాబట్టే స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తే యువత వుద్యోగాలు బాగుపడతాయని ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ చేశారని ప్రభుత్వానికి ఇంకేమీ సాకులు లేక దీనిని సాకుగా చూపించి అరెస్టు చేసి రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని దుయ్య బట్టారు. ఇంత జరుగుతున్నా నాటి ఐఏయస్ అధికారులు తెలియకనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటి ప్రాంతంలో ప్రశాంతంగా బంద్ జరుపుకుంటుంటే ఇలా అరెస్టులు చేయడం దారుణమనా న్నరు. ప్రజలు ఇదంతా



చూస్తున్నారని రాబోఏ ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ది చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ కటాడి ప్రభాకర్ రెడ్డి, సిద్దిక వెంకట్రామిరెడ్డి,మంజూరు, చలపతి, రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చంద్రబాబును ఏమీ చేయలేవు

### తెలుగుదేశం యువనేత రితీష్‌రెడ్డి



బద్వేలు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

### నిరసన తెలిపిన టిడిపి నాయకులు

### నాయకుల అరెస్టు... పూచీకత్తుపై విడుదల

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయడంతో బద్వేల్‌లో తెలిసిన నాయకులు నిరసన తెలిపారు. పోలీసులు 144 సెక్షన్ అమలు చేసినప్పటికీ చాకచక్యంగా పోలీసులు తప్పించుకొని ఆర్టీసీ బస్టాండు చేరు కున్నారు. ఆర్టీసీ నుంచి బస్సు రానికుండా అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్పటికీ ఫలితం లేకుండాపోయింది. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలంతా గుంపులుగా ఉండకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. తెలుగు దేశం యువనేత రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమి కూడారు. పోలీసులు ఆర్టీసీ బస్టాండ్ నుంచి నాయకులను కార్య కర్త లను తరలించే ప్రయత్నం చేయగా నాలుగు రోడ్ల కూడలిలో నిరసన తెలి పారు. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో పోలీసుల సహనాన్ని పరీక్షించిన కార్యకర్తలు కార్యకర్తలను అరెస్ట్ చేశారు. నాయకులను కార్యకర్తలను పోలీసులు పోలీస్ స్టేషన్ తరలిం చారు. స్వచ్ఛందంగా విద్యాసంస్థలు మూసివేసినప్పటికీ పట్టణంలో ఎలాంటి బంద్ వాతావరణం కనపడలేదు. పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛం దంగా నిరసన తెలిపేందుకు వచ్చినప్పటికీ పోలీసులు అడ్డుకోవడంతో నాయ కుల ప్లాన్ చేసి బెడిసి కొట్టింది. బంద్ వాతావరణం సృష్టించాలని ప్రయత్నిం చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నిరసన ర్యాలీ తెలపాలని టిడిపి నాయకులు కార్యకర్తలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసులు వారి ప్రయత్నాన్ని తిప్పి కొట్టారు. ఎక్కడ నాయకులు కార్యకర్తలు తరలించి అరెస్ట్ చేయడంతో ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. అనంతరం సొంత పుచ్చుకేతులపై విడుదల చేశారు. కార్యక్రమంలో ఓబులాపురం రాజ శేఖర్, ఝూన్సీ, రామచంద్ర రెడ్డి, వెంగల్ రెడ్డి, కొంకల రాంబాబు, మహబూబ్ బాషా, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎం భాష, తుడిమెల వెంకటసుబ్బయ్య, హసన్, రవికుమార్ రెడ్డి. రమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పులివెందుల నియోజకవర్గంలో బంద్ పాక్షికం 2లో


# జిల్లాలో బంద్ ప్రశాంతం

## - టీడీపీ నాయకుల అరెస్టు.. విడుదల





కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మాజీ సీఎం, టీడీపీ జాతీయ నాయ కుడు చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో టీడీపీ శ్రేణులు సోమ వారం బంద్‌కు పిలుపునిచ్చారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో టీడీపీ నాయకులు తెల్లవారుజాము నుంచే బంద్‌లో పాల్గొని నిరసనలు తెలిపారు. కడప నగరంలో టీడీపీ నాయకులు తెల్లవారుజాము కోటిరెడ్డి సర్కిల్‌లో బంద్‌కు పిలుపునిచ్చారు. వారిని పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన టీడీపీ నేతలు మాట్లాడుతూ ఆంక్షలు విధించడం టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేయడం మీడియా తో మాట్లాడకకుండా చేయడం చేస్తున్నారని పోలీసు లపై మండిపడ్డారు. అన్నమయ్య జిలల్లాలో టీడీపీ నేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ సీనియర్ నాయకుడు అక్రమరన్ నిరసనగా టీడీపీ సీనియర్ నేత ప్రముఖ విద్యావేత్త జగన్ రాజు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రొద్దు టూరులో చంద్రబాబును రిమాండ్ విధించడంతో ప్రవీన్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా పోలీసులకు, టీడీపీ నాయకులకు మధ్య తోపులాటలు జరిగాయి. సీఎం డౌన్ డౌన్ అంటూ టీడీపీ నాయకులు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది.

### మాజీ ఎమ్మెల్యే వరదకు స్వల్ప అనారోగ్యం

#### - ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు



ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

తెదేపా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్‌లో భాగంగా ప్రొద్దుటూరులో స్వల్ప అపశృతి చోటు చేసుకుంది. బంద్‌లో భాగంగా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్వల్ప అస్వస్థతకు గుర య్యారు. మొదట వరదరాజులరెడ్డిని ఆయన స్వగృహంలో పోలీసులు హౌస్ అరెస్టు చేయాలని ప్రయ త్నించగా ఆయన తప్పించుకొని స్థానిక శివాలయం సెంటర్‌ను చేరుకుని టీడీపీ కార్యకర్తలతో కలిసి బంద్‌లో పాల్గొన్నారు. వరదరాజులురెడ్డి పోలీసుస్టేషన్‌కు తరలించాలని పోలీసులు ప్రయత్నించడంతో టీడీపీ కార్య కర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో వరద రాజులరెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. వెం టనే ఆయనను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బంద్‌లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు సురేష్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు జిలానీ బాషా పాల్గొన్నారు.

## రాజంపేటలో బంద్ విఫలానికి పోలీసుల ముమ్మర యత్నం

### ఎక్కడి నేతలను అక్కడే నిర్బంధం అయినా ఆగని అందోళనలు జగన్‌రాజుతో సహా 10 మంది పైబడి అరెస్ట్



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాజంపేటలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఒకటి రెండు సంఘటనలు మినహా బంద్ పాక్షికంగా జరిగింది. అర్థరాత్రి నుంచే తెలుగుదేశం పార్టీ నాయకులను గృహనిర్బంధం చేశారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజును ఆయన నివాసం వద్దే గృహనిర్బంధం చేశారు. పార్టీ అధి కార ప్రతినిధి ప్రతాప్‌రాజు, మాజీ మహిళా అధ్యక్షురాలు కుసుమకుమారిని గృహ నిర్బంధం చేశారు. జగన్‌మోహన్‌రాజు అల్పాహారం తర్వాత పోలీసుల కళ్లుగప్పి తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత కొమరా వెంకటనరసయ్య, పార్టీ నాయకులతో కలిసి రైల్వే ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డుపై బైఠాయించారు. మరికొందరు తెలుగు తమ్ముళ్లు జాతీయ రహదారిపైన, ఆర్ఎస్ రోడ్డులో టైర్లు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రాజు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ అంతరాయం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆర్ఒబి వద్దకు చేరుకుని జగన్‌రాజుతో సహా అందరిని బలవంతంగా అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. కొద్దిసేపు పెనుగులాట అనంతరం టిడిపి నేతలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే జాతీయ రహదారిపై ఆందోళనకు సిద్ధమైన పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, పార్టీ సీనియర్ నేతలు బాపనయ్యనాయుడు, బాసినేని వెంకటేశ్వర్లునాయుడు, టెక్స్‌మో మల్లికార్జున, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివనారాయణచౌదరి, మేకవారిపల్లె వెంకటరమణ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దుకాణాలు మూసివేయాలని మోటారుబైకులపై టిడిపి నేతలు వ్యాపారులను కోరారు. ఈ విషయం తెలుసు కున్న పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. బంద్ పిలుపు మేరకు ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ముందుగానే సెలవు ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులను టిడిపి నేతలు బంద్‌కు సహకరించాలని కోరడంతో బయటకు వచ్చేశారు. రాజంపేట బార్ అసోసియేషన్ వద్ద న్యాయవాదులు టి.లక్ష్మీనారాయణ, ఎస్.కృష్ణకుమార్, వెంకటసుబ్బయ్య, రమేష్, కత్తి సుబ్బరాయుడు చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు పోలీసుస్టేషన్‌లో అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులను విడుదల చేయాలని అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు అర్బన్ పోలీసుస్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పోలీసుస్టేషన్ ఎదుటే జగన్‌రాజుతో సహా పార్టీ నాయకులందరు అక్రమ అరెస్ట్‌కు నిరసన వ్యక్తం చేశారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మాజీ సీఎం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో టీడీపీ నాయకులు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు. ఈ బంద్ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని దుకాణాల యాజమాన్యాలు ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించి దుకాణాలు మూసి సహకరించారు. ఈ కార్యక్రమంలో భూపేష్‌రెడ్డితో పాటు టీడీపీ నాయకులు రమణారెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, ఖదీర్, ఆయా మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పిలు సిద్ధార్థ కౌశల్, బి. కృష్ణారెడ్డి





## కలికిరిలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



కలికిరి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో సోమవారం రాజంపేట పార్లమెంటు ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో 43 మంది యువకులు రక్తదానం చేశారు. అదే విధంగా ఇందిరమ్మ కాలనీలో కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. దీంతో మండలంలో ఎంపీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్ వైసీపీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, నాయకులు ఈశ్వర్ గౌడ్, కలికిరి మండలం వైసీపీ యువనాయకులు వేంపల్లె బావాజీ, ఫయాజ్, కలికిరి మండలం మైనార్టీ జేసీసీ అధ్యక్షులు ఎం.ఐ. హనీఫ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

### రూ.లక్ష వరకు ఆస్తి నష్టం

కలికిరి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీ జంగంవీధిలో నివాసం ఉంటున్న మహేంద్ర ఇంటిలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఇళ్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఫ్యాన్లు, రూ.5వేలు, నగదు, బీరువాలోని బట్టలు, బియ్యం, ఫ్రిజ్ తదితర విలువ వస్తువులు కాలి బూడిద కావడంతో రోడ్డున పడ్డాడు. సమాచారం తెలుసుకున్న వీఆర్వో విజ్ఞాన్ బాధితుడును పరామర్శించి వివరాలు సేకరించి అధికారులకు నివేదిక పంపారు. అదే విధంగా సమాచారం తెలుసుకున్న కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ తనయుడు వేంపల్లె బావాజీ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడికి తన వంతు సహాయంగా వస్తువులను, పరికరాలను, బియ్యం తదితర వాటిని పంపిణీ చేసి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని బాధితుడు మహేంద్రకు భరోసా ఇచ్చారు.

## అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

### ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం లోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎంపీ అనసూయ నారాయణరెడ్డి మహిళలను వేడుకున్నారు. సోమవారం వరసతోపు పంచాయతీలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సరోజమ్మ ఆధ్వర్యంలో జరిగిన పల్లెబాట ఆసాంతం ప్రజల స్వాగత సత్కారాలతో ప్రారంభమైంది. పంచాయతీలోని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు గడప గడపకు తిరిగి ప్రజల సమ్యలపై ఆరా తీసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మండల వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, కరీం, వైకాపా యువ నేత ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులు, ఎల్ఐసీ రమణారెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరేంద్రరెడ్డి, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు రామ్మూర్తి, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగల్ విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, కార్యదర్శి సోమశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం

### జనసేన నాయకులు రాందాస్‌చౌదరి

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం అంటూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. చంద్రబాబునాయుడు రిమాండ్‌ను నిరసిస్తూ టిడిపి నాయకులు ఇచ్చిన బంద్‌కు మద్దతుగా జనసేన నాయకులు సోమవారం పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపికి మద్దతుగా పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్‌లో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్యంకు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులు అదుపులోకి తీసుకోవడం హేమమైన చర్యగా ఉందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, జగదీష్, కుమార్, నవాజ్, నారాయణస్వామి, జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళన

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ సీఎం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తంబళ్లపల్లె మండల కేంద్రంలో టీడీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డులో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని తెదేపా కార్యకర్తలను చెదరగొట్టారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపా నాయకులు చేసిన ఆందోళనలకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప సంఘీభావం తెలిపారు.

## మల్లయ్యకొండ మహాశివునికి త్రిశూలం సమర్పణ

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్య కొండ మహాశివునికి తంబళ్లపల్లెకు చెందిన రిటైర్డ్ టీచర్ కె.అరుణకుమారి, ప్రభాకర్‌రావు దంపతులు పంచలోహ త్రిశూలం సమర్పించారు. సోమవారం ఈ త్రిశూలాన్ని తంబళ్లపల్లె పురవీధులోన్ల మల్లయ్య దారుల డమరుక వాయిద్యాలతో ఊరేగించి త్రిశూలాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట శివ, భక్తుడు గంధర్వరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సేవా తత్పరుడు ఎంపీ మిథున్‌రెడ్డి

### – వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిరుపేదల సేవా తత్పరుడుగా నిలిచి వారి హృదయాల్లో నిలిచాడని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కొనియాడారు. సోమవారం ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సభికులకు పంచిపెట్టారు. రాజంపేట ఎంపీగా లోక్ సభ ప్యానల్ స్పీకర్‌గా ఉన్నత శిఖరాలను అధిరోహించి తండ్రి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల సహకారంతో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో టిడిపి నాయకులు హౌస్ అరెస్టు

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రిమాండ్ సందర్భంగా ఆపార్టీ అధిష్టానం సోమవారం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపధ్యంలో మదనపల్లెలోని టిడిపి నాయకులను పోలీసులు ఉదయాన్నే హౌస్ అరెస్టు చేశారు. ఎక్కడా ధర్నా, రాస్తారోకోలు చేపట్టకుండా డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తనయుడు దొమ్మలపాటి యశ్వీరాజ్‌ను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు కూడా పోలీసులు అవకాశం కల్పించకపోవడం హేమమైన చర్యగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను మొత్తం గృహ నిర్బందం చేయడం పట్ల ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ భవానిప్రసాద్, ఎస్.ఎం.రఫి, ఎరబల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అనుచరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

రాజంపేట ఎంపి, వైసిపి పార్లమెంట్ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మదనపల్లెపట్టణం, రూరల్ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటాచలపతి అధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో కేక్‌కటింగ్, రక్తదానశిబిరం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ ప్రజాశేయస్సుకోసం అహర్నిశలు కృషి చేసే ఎంపి మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం సంతోషంగా వుందన్నారు. కరోనా సమయంలో కూడా సొంతనిధులతో అక్సిజన్ సిలండర్లు ఏర్పాటు చేసిన మిథున్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. 30మంది యువకులు రక్తదానం చేశారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రఫీక్‌అహ్మద్, రాజేష్, బాలగంగాధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రహంతుల్లా, విష్ణు, పవన్, గంగాధర్, హర్ష, జగదీష్, అజాఅహ్మద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరులో డ్రోన్‌తో భూసర్వే

రామసముద్రం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీలో సోమవారం రెవెన్యూ అధికారులు డ్రోన్‌తో భూసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర భూసర్వేలో రాష్ట్ర దిక్సూచిగా నిలవాలన్న ఉద్దేశ్యంతో సిఎం చేపట్టిన ఈ సర్వేను సమగ్రంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ శేఖర్, డ్రోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేవి.పల్లె, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః



మండలంలోని కేవి.పల్లె మండల పరిషత్ కార్యాలయంలో రాజంపేట ఎంపీ, పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా మండల వైసీపీ యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కేకు కట్‌చేసి నాయకులకు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మండల ప్రత్యేక ఆహ్వానితులు ద్వారకనాథరెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారి సమస్య పరిష్కారంలో అధికారుల జాప్యం

### – ఇబ్బందుల్లో రైతులు

కలికిరి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



మండలంలోని పారపట్ల పంచాయతీ కురవపల్లెలో దారి సమస్య పరిష్కారంలో రెవెన్యూ అధికారులు జాప్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుంచి వ్యవసాయ బోర్ల వద్దకు బ్రిటీష్ కాలం నుంచి ఉన్న దారిని ఆక్రమించిన అగ్రకులస్థులు దారి మూసివేయడంతో పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై గతంలో సబ్ కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. అప్పట్లో సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినా పట్టించుకోలేదు. మళ్లీ ప్రస్తుతం గత 2నెలల నుంచి సమస్య పరిష్కరించాలని మండల స్థాయి రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపానపోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి దారి సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కురవపల్లె గ్రామానికి చెందిన రైతులు విన్నవిస్తున్నారు.

## ఘనంగా ఎంపి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు

రామసముద్రం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



రాజంపేట ఎంపి, లోకసభపక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, ఎంపిపి కుసుమకుమారి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డిల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటిజన్మదిన వేడుకలు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలంటూ ఆకాక్షించారు. నరసాపురంలో బిసి అధ్యక్షులు తిమ్మయ్య, రమణ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎంపి జన్మదిన వేడుకలు జరిగాయి. ఎంపి జన్మదినం సందర్భంగా పెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఈసిమెంబర్ కొండూరు క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ నందరెడ్డి, గెవెన్న, రవి, రమణ, ఉదయశంకర్‌రెడ్డి, తిప్పరాజు, ఎంపిటిసి, మస్తాన్, భాస్కర్, శివ, అంబరీస్, తపాలా మస్తాన్, రమణ, క్రిష్ణ, చందు, నారాయణ, గ్రామస్థులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగళ్ళులో బంద్ ప్రశాంతం

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సోమవారం అంగళ్ళులో బంద్ ప్రశాంతంగా ముగిసింది. రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్‌ను హౌస్ అరెస్టు చేశారు. అంగళ్ళులో టిడిపి నాయకులు బంద్‌ను విజయవంతం చేశారు. సురేంద్రయాదవ్‌తో పాలు పలువురి నాయకులను హౌస్ అరెస్టు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముదివేడు ఎస్ఐ బందోబస్తు నిర్వహించారు.

## రామసముద్రంలో బంద్ ప్రశాంతం

రామసముద్రం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సోమవారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. పార్టీ మండల నాయకులు విజయకుమార్‌గౌడును గత మూడ రోజులుగా హౌస్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. టిడిపి నాయకులు బంద్‌ను విజయవంతం చేశారు. చెంబకూరులో స్వచ్ఛందగా దుకాణాలు మూసివేశారు. పలువురి నాయకులను హౌస్ అరెస్టు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు



చిట్వేలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

లోక్‌సభ ప్యానెల్ స్పీ కర్, రాజంపేట పార్లమెం ట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం వైసిపి సీనియ ర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ ప్రాంగణంలో నిర్వహించారు. భారీ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎల్‌వి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వయస్సులో చిన్నవారైనా రాజకీయంలో తనదైన శైలిలో రాణిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల మన్ననలను చూరగొన్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మిథున్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ మరెన్నో రాజకీయ ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో చౌడవరం భాస్కర్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, వైస్ ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, వైసిపి నాయకులు డి.మధు, ఎల్‌వి సురేంద ర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సర్పంచ్ బాలు, సుబ్రమణ్యంరెడ్డి, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 13, 14 తేదీల్లో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

నందలూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ఈనెల 13, 14 తేదీల్లో స్థానిక నందలూరు హైస్కూల్లో మండల స్థాయిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తామని మండల కోఆర్డినేటర్ ఎస్.కృష్ణయ్య తెలిపారు. సోమవారం మండలంలో పనిచేస్తున్న స్కూల్ సమన్వయ కర్తలతో నందలూరు హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అండర్-14, అండర్-17 విభాగంలో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, షటిల్, బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్ తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 8985255503 నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నారపునేని శ్రీనివాసులు, అసిస్టెంట్ హెచ్ఎం షేక్ రౌఫ్‌బాషా, స్కూల్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కె.వి.పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



పథకాలు అందిస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం కేవి.పల్లె పంచాయతీ పరిధిలో గుర్రెడ్డిగారిపల్లె, తూర్పు హరిజనవాడ, దిగువ వగళ్ల, సుగాలితాండా, ముంతావారిపల్లె, గంటావారిపల్లె గ్రామాలలో గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్దిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి వారికి సకాలంలో సమస్యలను పరిష్కరించడానికే వలంటీరు వ్యవస్థను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి,ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, తహశీల్దారు నరసింహులు మండల స్థాయి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## సుండుపల్లెలో కనిపించని బంద్ ప్రభావం

### గడప దాటని తెలుగు తమ్ముళ్ళు

సుండుపల్లె, సెప్టెంబరు 11,ప్రభాత వార్త:



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ స్కామ్‌లో అరెస్టయి జైలుకు వెళ్ళిన నేపధ్యంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపనిచ్చింది. టిడిపి అగ్రనాయకులు ఇచ్చిన పిలుపు మేరకు సుండుపల్లెలో బంద్ ప్రభావం కనిపించలేదు. గడప దాటని తెలుగు తమ్ముళ్లు అరకొరగా జనసేన తేదేపా నాయకుల గృహ నిర్బందం కారణంగా బంద్ కనిపించలేదు.

## ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



సుండుపల్లె,సప్టంబర్11,ప్రభాత వార్త:

రాజంపేట యంపీ పెద్దిరెడ్డి మిదున్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని మండల కన్వినర్ ఆనంద్‌రెడ్డి స్వగృహంలో టూరిజం డైరెక్టర్ అజంతా రాణి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు, కార్యకర్తల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీ మిదున్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ యంపిపి రెడ్డెమ్మ, ఎంపిటీసీలు నాగేశ్వర, అమరావతి, సర్పంచ్ రామా జయచంద్ర, మీజీ సింగిల్ విండో అద్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీపీ చంద్రా నాయక్, శివారెడ్డి, రాయవరం బాబు రెడ్డి, టెంకాయ చెట్ల రమణా, మునిస్వామి, మదన్, యువకులు బారీ మొత్తంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### పలుచోట్ల అన్నదానం, రక్తదాన శిబిరాలు



మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

రాజంపేట ఎంపి, లోకసభపక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నవాజ్‌బాషా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మార్కెట్‌యార్డులో చైర్‌పర్సన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేక్‌కట్‌చేశారు. అనంతరం మార్కెట్‌యార్డులో పేదలకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎంపి పదికాలాలుపాటు జరుపుకోవాలని ఆకాక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కేక్‌కట్ చేసి ఎంపి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి ఆధ్వర్యంలో ఎంపి జన్మదినం సందర్భంగా పట్టణంలో పెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేసి రోగులకు పండ్లు, పాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మరో వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు పాల్‌చంద్రశేఖర్, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, మేస్త్రీ శ్రీనివాసులు, ఖాజా, బాలగంగాధర్‌రెడ్డి, డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

ఇద్దరు ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె ఎస్‌బిఐ కాలనీకి చెందిన సహదేవ (52), కురబలకోట మండలం అంగళ్లు పంచాయితీ పెద్ద హరిజనవాడకు చెందిన భార్గవ భార్య అలేఖ్య (22)లు వేర్వేరు కారణాలతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డారు. గమనించిన వారి కుటుంబసభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.

## ఎంపీ మిథున్‌రెడ్డి వ్యక్తిత్వం యువతకు ఆదర్శం



వాల్మీకిపురం, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః

లోక్‌సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వ్యక్తిత్వం యువతకు ఆదర్శమని పీలేరు ఎమ్మెల్యే సోదరుడు చింతల శివానందరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, ఉప సర్పంచి బిడ్డల కేశవరెడ్డి అన్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సోమవారం ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిథున్‌రెడ్డి చిన్న వయస్సులోనే రెండు పర్యాయాలు ఎంపీగా ఎన్నికై దేశంలోనే అత్యున్నత ప్రజావేదిక అయిన పార్లమెంటులో ప్యానల్ స్పీకర్‌గాను, వైసీపీ ఫ్లోర్ లీడర్‌గాను సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీరాముడికి లక్ష్మనుడు వలె తోడుగా ఉంటూ ఉత్తమ ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తున్నట్లు వివరించారు. తన పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలనే కాకుండా తనను రీజినల్ కోఆర్డినేటర్‌గా నియమించిన ఉభయగోదావి జిల్లాల ప్రజలు, వైసీపీ శ్రేణులతోఒక సోదరుడిగా మెలుగుతూ కొండంత అండగా ఉంటున్నారని వైసీపీని బలోపేతం చేసేందుకు అహర్నిశం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద వర్గాల వారికి మిథున్‌రెడ్డి వెన్నుదన్నుగా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచి గంగులమ్మ, ఆర్బీకే ఛైర్మన్ నీళ్ళ భాస్కర్ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, నాయకులు రఘు చికెన్‌మస్తాన్, సైఫుల్లా, షాహిద్, రమేష్, వేణు, సాదిక్, రహంతుల్లా, కష్ణారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిస్కారమే స్పందన



గోపవరం,సెప్టంబర్ 11 ప్రభాతవార్త;

మండల ప్రజల సమస్యలను పరిస్కరంచడమే స్పందన ప్రదాన లక్ష్యం అని తాహాశీల్దారు దామేదర్‌రెడ్డి,ఎంఎస్‌ఓ నాగరాజు అన్నారు.సోమవారం స్దానిక ఎమ్మార్వో కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగింది.ఈ సందర్బంగా వారు పలు అంశాలను వివరించారు.ప్రజలనుంచి వచ్చిన అర్జిలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంపిడిఓ చంద్రమౌళి,ఈఓపిఆర్‌డి షేక్ హసీనా,ట్రాన్స్‌కో ఏఈ చిన్నయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీదేవి, పిఆర్ఏఈ చిట్టిబాబు. తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లిమర్రిలో టీడీపీ నేతలు ధర్నా



పెండ్లిమర్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడంతో సోమవారం టీడీపీ నేతలు ధర్నా నిర్వహించారు. సీఎం సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి, అన్నమయ్య, ఈశ్వర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, అయ్యవార్‌రెడ్డి, రామనాథ్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా వరసిద్ది వినాయక స్వామి వార్షికోత్సవాలు

దువ్వూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని కేసీ కాలువ సమీపంలో ఉన్న శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో సోమవారం 18వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సోమవారం వరసిద్ధి వినాయక స్వామి మందిరాన్ని పూలతో అలంకరించారు. అలాగే ఆలయంలోని శ్రీమహాగణపతి, శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీషిర్డీసాయిబాబా విగ్రహాలకు పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపారు. ఈ సందర్బంగా హోమం, మహా మంగళహారతి, మహా పూర్ణహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం శ్రీమహాగణపతి స్వామి గ్రామోత్సవం మంగళవాయిద్యాలతో కన్నులపండువగా జరిగింది. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్దఎత్తున మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పుల్లంపేటలో కనిపించని బంద్

పుల్లంపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో బంద్ వాతావరణం ఎక్కడా కనిపించలేదు. ఉదయం నుంచి నాయకులు ఎవరు మండల కేంద్రంలో కనిపించకపోవడం విశేషం. మధ్యాహ్న సమయంల చెదురు ముదురుగా టైర్లను కాల్చి నిరసన తెలియజేయాలనే ప్రయత్నంలో ఇద్దరు ముగ్గురు వ్యక్తులను మాత్రమే పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత ఎటువంటి బంద్, నిరసన తదితర కార్యక్రమాల వాతావరణం మండలంలో ఎక్కడా కనిపించకపోవడం విశేషం. అసలు తెలుగు దేశం పార్టీకి చెందినవారే బంద్ విషయంలో ఆసక్తి కనబరచకపోవడంపై పలువురు పలురకాలుగా అనుకుంటున్నారు. స్వయాన రాష్ట్ర నాయకులు తదితరులు బంద్ ప్రకటించినా ఇక్కడ నెలకొన్న పరిస్థితులే బంద్ జరగకపోవడానికి ప్రధాన కారణమని పలువురు అనుకోవడం జరిగింది. ఏళ్లమీద లెక్కపెట్టేవారు మాత్రమే బయట బజారులో కనిపించినా వారిలో ఎటువంటి బంద్ ప్రభావాలు కనపడలేదు. గతంలో కార్యకర్తలను ఇక్కడ విస్మరించి పట్టించుకోకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇప్పటికైనా దీనిని దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలను విస్మరించకుండా వారి ప్రాముఖ్యతను అధిష్టానం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది పలువురు అనుకుంటున్నారు.

# ఎంపి జన్మదినం సందర్భంగా చీరలు పంపిణీ

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం, ధ్వజారెడ్డి, తోట శివసాయి, గునిశెట్టి ప్రశాంతి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఒక బొప్పాయ కాయలు తరలించే గుడివాడకు చెందిన లారీ డ్రైవర్ ప్రమాదవశాత్తు లారీ ఢీకొనడంతో విద్యుత్తుషాక్‌తో లారీ డ్రైవర్ మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటన ప్రమాదవాత్తు జరిగిందని, అయితే సోమవారం సాయంత్రం స్థానిక పోలీసులకు సమాచారం రావడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# టిడిపి బంద్ ప్రశాంతం

## ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపిన టిడిపి నాయకులు



వీరబల్లి,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చేపట్టిన బంద్ ప్రశాంతం అయింది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేసిన ప్రభుత్వం పై నిరసనగా మండల తెలుగు దేశం నాయకులు ఉదయమే మండల కేంద్రనికి చేరుకున్నారు. మెదటగా స్థానిక బట్టుపల్లె రోడ్డు నుండి ర్యాలీ నిర్వహించగా అది తెలుసుకున్న మండల యస్పై చంద్రమోహన్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి ర్యాలీ జరగకుండా అడ్డుకున్నారు. అనంతరం తెలుగు దేశం నాయకులను స్థానిక టిడిపి నాయకుడు చిన్న రెడ్డెప్ప రెడ్డి ఇంటిలో నిర్బందిచారు. ఈ సందర్బంగా మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు మాట్లాడుతూ కనీసం తమకు వాక్ స్వాతంత్ర్యం కూడా కరువైదని అన్నారు. కనీసం నిరసన తెలుపుకు నేందుకు కూడా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం అమానుషం అన్నారు. తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను గృహ నిర్బందం చేయడం దారుణమని తెలిపారు. ఈ సందర్బంగా మండలంలోని ప్రభ్వు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు యదావిదిగా కొనసాగాయి.

# అధికారులతో కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న రెవెన్యూ పరమైన సమస్యలు, ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలంలో ఉన్న తహసీల్దార్ పుల్లారెడ్డి, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు పాల్గొని కలెక్టరు మాట్లాడుతున్న వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు. అందులో బీఎల్ఓల పనితీరు, వీఆర్వోలు రెవెన్యూ పరమైన భూ సమస్యలు పరిష్కరించాలని ఏ ఒక్కరు సమస్య ఉందని కలెక్టరు కార్యాలయానికి వినతులు రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వెంకటకృష్ణయ్య, హరిప్రసాద్, మనికంఠ, శ్రీనివాసరాజు, ప్రమీల, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైకాపాకు మద్దతుగా నిలవండి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని జెండా మానువీధి, ఇందిరానగర్ ప్రాంతాలలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జెండామాను వీధిలోని పొలిమేరమ్మ గుడిలో టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలలో పాల్గొని తదుపరి ఇందిరానగర్, జెండామాను వీధి ప్రాంతాలలో ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రతి ఒక్క కుటుంబానికీ జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. అలాగే భవిష్యత్తులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, ఒతూరు రసూల్, కౌన్సిలర్లు సలీమా, ఖాదర్‌బాషా, కోడిరమణ, పార్నపల్లె కిషోర్, మస్తాన్‌వలి, రవి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, నూరుల్లా, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ బ్యాటరీల ప్రసాద్, యర్రగుడిపల్లె కృష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, సచివాలయ కన్వీనరు చంద్రమౌళి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌలి, బాబయ్య, కోళ్ల భాస్కర్, సిద్దయ్య, సోఫాలవీరా, రాజేష్‌నాయుడు, సంపత్, జయ, హరి, నవీన్, విష్ణు, ప్రశాంత్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటి సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాబు కోసం... నా ప్రాణాలు సైతం

## పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోసం తన ప్రాణం సైతం లెక్కచేయనని రైల్వేకోడూరు టిడిపి పార్టీ యువ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన నేపథ్యంలో పంతగాని నరసింహప్రసాద్ స్థానిక ఆయన నివాసంలో వినూత్నంగా నిరసనను తెలియజేశారు. ముఖ్యంగా తనకు 10 నిముషాలు సమయం ఇస్తే అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వస్తానని పోలీసులకు వినతిని తెలియజేసి ఒక్కసారిగా ట్రూవీలర్ బండిపై పారిపోయే సమయంలో ఎట్టకేలకు ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్ వెంటపడి పట్టుకుని స్థానిక నివాసంలో గృహనిర్బంధం చేశారు. అనంతరం పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు తనకు దైవసమానులని, ఆయన కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయనన్నారు. ఎంతో వినయంగా పోలీసులను వేడుకున్నా తనకు అవకాశం ఇవ్వలేదని కన్నీటితో విలపించారు. దాదాపు 5 గంటల వరకు వినూత్నంగా నిరసన తెలిపి దాదాపు పోలీసుస్టేషన్‌లోని పోలీసు సిబ్బంది మొత్తం పంతగానిని ఎటువంటి పరిస్థితుల్లో వదలకుండా కట్టడి చేయడం అదేకోవలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు బొక్కసం సునీల్ ప్రధాన రహదారి వద్ద టైర్లు కాల్చి తన అనుచరులతో ప్రత్యేక నిరసనను తెలియజేశారు. ఏది ఏమైనప్పటికి నారా చంద్రబాబునాయుడు కోసం రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు చేపట్టిన నిరసనలో విజయవంతమయ్యాయని స్థానికులు వెల్లడి చేశారు. 5 గంటల తర్వాత పోలీసుల అనుమతితో పంతగాని నరసింహప్రసాద్‌ను కరకంబాడి వరకు పోలీసులు వెంబడించారు.

# పేదలకు అన్నదానం

చిట్వేలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త



చిట్వేలి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మధ్యాహ్నం వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ పేదలకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మానవతా సభ్యతం తీసుకుని మానవత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్వేలిశాఖ అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి మునిరావు, వైసిపి నాయకులు కనకరాజు, నాగిరెడ్డి, రఘురామిరెడ్డి, చేంజి శ్రీనివాసులరెడ్డి, హజరత్‌రెడ్డి, గుండయ్య, సర్పంచ్ ఈశ్వరయ్య, కోఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, గులాంబాషా, నరసింహా, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ నిరసిస్తూ భారీ ర్యాలీ

చిట్వేలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రిమాండ్‌కు వ్యతిరేకంగా సోమవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కెకె చౌదరి ఆధ్వర్యంలో చిట్వేలిలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి తమ నిరసనలు ప్రకటించారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వచ్చి జతకూడిన నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభించి అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి తిరిగి ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గరకు ర్యాలీగా చేరుకున్నారు. ప్రధాన వీధుల్లో వ్యాపార సముదాయాలను 60 శాతం మేర యజమానుల్లో స్వచ్ఛందంగా మూసివేశారు. తనను జైలుకు పంపాడన్న నెపంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబునాయుడుపై కక్ష్య కట్టి కుట్రలు పన్నారని, వాటికి ఎలాంటి ఆధారాలు లేవని తమ నాయకుడు నిరపరాధిగా వస్తారని కెకె చౌదరి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల నాగార్జున, సర్పంచ్ నరసింహా, ఏదోటి రాజా, బుంగటావుల రాజా, అడ్వకేట్ బాలాజి, మాదాసు నరసింహా, ఇరుపార్టీల నాయకులు , కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రాయచోటి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:



పట్టణంలోని దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటి పట్టణ భద్రకాళీ సమేత వీరబద్ర స్వామిని సోమవారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆయల చైర్మెన్, ఈఓ రమణా రెడ్డిల ఆద్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందిచారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వీరబద్రుని దయవల్ల వర్షాలు పడి ప్రజలు సుబీక్షంగా ఉండాలని వేడుకున్నానన్నారు. కార్యక్రమమంలో యువజన విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూరంవెంకటసుబ్బారెడ్డి దువ్వూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆంద్రప్రదేశ్‌లో రాజ్యాంగం అపహాస్యం

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం : టిడిపి నేతల నిరసన

రాయచోటి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :



మీరు వ్రాసిన రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్ లో అపహాస్యం పాలవుతుందని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సోవమావరం రాయచోటి పట్టణం జాతీయ రహదారిలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు టిడిపి కార్యకర్తలతో లక్ష్మీప్రసాద్‌రెడ్డి వెళ్లి జగన్‌మోహన్ రెడ్డి అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని కాకుండా రాజా రెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నడని తెలిపారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన మీరు జగన్ మోహన్ రెడ్డికి మంచిబుద్ధి ప్రసాదించి రాష్ట్రంలో భారత రాజ్యాంగం దుర్వినియోగం కాకుండా వేడుకుంటున్నామని తెలిపారు. టిడిని నాయకుడు మండిపల్లె లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో రాయచోటి యస్‌యన్ కాలనీలోని స్థానిక మండిపల్లి భవన్ నుండి బయలెదేరి మాసాపేట దగ్గర ఉండే అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ఆయన చేతికి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన కేసులు బనాయించి అరెస్టు చేయించారని తెలిపారు. రాయచోటి నియోజకవర్గ నాయకుడైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పైన కూడా అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో టిడిపి పార్టీ గెలుపొంది నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి , మాజీ ఎంపీటీసీ మదన్, కొండారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , సురేందర్ రెడ్డి , అనిల్ కుమార్ , రుద్ర గోపి, శివారెడ్డి, మండిపల్లె అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు పై కేసు పెట్టడం అనాగరిక చర్య

గాలివీడు,సప్టంబర్11,ప్రభాత వార్త:



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైప అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడం అనాగరిక చర్య అని మాజీ ఎంపీపీ వెంటక నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ రాయాజ్‌లు తెలిపారు. సోమవారం వారు తెలుగుదేశం రాష్ట్ర అధిష్ఠానం మేరకు మాజీ ఎమ్మెల్యే పిలుపు మేరకు మండలంలో తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో గేటు వద్ద నుండి బస్టాండు వరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మార్గమద్యంలో పోలీసులు అడ్డుకొని పోలీసు వాహనంలో వారిని స్థానక పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, దీనికి ఖచ్చితంగా జవాబు చెబుతారని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఈ పాలన పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమమంలో టిడిపి నాయకులు సత్యరెడ్డి, మహబుబ్ బాషా, ప్రబాకర్ నాయుడు, రెడ్డి ప్రసాద్, ఆనంద్, అంజి, నాగేశ్వర్ వీర రాగవులు, ఉదయ్ కుమార్,శ్రీకంత్, నాగేంద్ర, శ్రీనివాసులు, జులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండులో ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చాలి

పీలేరు, సెప్టెంబరు11 ప్రభాతవార్తః



ఆర్టీసీ బస్టాండులో మాషా అల్లా ఆటో యూనియన్ నాయకులు ఏఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు జీవి.శ్రీనాధరెడ్డిలను ఆటో సమస్యలపై కలిశారు. ఈసందర్బంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆటో యూనియన్ అధ్యక్షులు మునీర్, చాంద్‌బాసా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పీలేరు ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఆటోలు ప్రవేశించి ప్రయాణికులను తోలుతున్నారని దాని వల్ల ఆర్టీసీ బస్టాండులో ఉన్న ఆటోస్టాండు డ్రైవర్లకు బాడుగలు లేక వారి కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డిపో మేనేజరుకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఆటోలో బస్టాండు ఆవరణలోకి ప్రవేశించకుండా చేయాలని అభ్యర్థిందచారు. స్పందించిన ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాధరెడ్డి స్పందిస్తూ తప్పక తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మహబూబ్‌బాషా, మస్తాన్‌బాబి, జాకీర్, మల్లి, రాజు, శివయ్య, లాలు, అక్బర్‌బేగ్ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఆహార నియమాలు పాటించాలి

బి.కోడూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం వైద్యధికారులు వినీత్ కుమార్ రాజు, ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 24మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. వీరికి అన్ని రకాల పరీక్షలు చేయడం జరిగింది. ప్రతి గర్భిణీ స్త్రీ రోజు వారి తీసుకొనే ఆహారం లో ఎక్కువగా ఆకు కూరలు చేర్చాలని, గుడ్లు, పాలు బాగా తీసుకోవాలని వైద్యాధికారులు తెలిపారు. బి పి, షుగర్, ఎత్తు, బరువు, రక్త పరీక్షలు చేయడం జరిగింది. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభు త్వ ఆసుపత్రి లో కాన్పు చేసుకోవాలని వైద్యాధికారులు వినీత్‌కుమార్‌రాజు, ఉదయ్ కిరణ్ అన్నారు. ప్రభుత్వం వారు ఇచ్చే పారితోషికాలు పొందాలని వారు అన్నారు. రక్త హీనత లేకుండా చూసుకో వాలని, పౌ ష్టి కా హారం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వఆసుపత్రి కి 108,102వాహనాలను ప్రతి గర్భవతి ఉపయోగించు కోవాలని పబ్లిక్ హెల్త్ నర్స్ పుష్పాంజలి అన్నారు. వైద్య సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, యం యల్ హెచ్ పిలుగర్భిణీ స్త్రీలకుఅందుబాటులో వుంది వైద్య సేవలు అందించాలని పుష్పాంజలి కోరారు.ఈకార్యక్రమంమూడు రోజులపాటు 8,9,10తేదీలలో ని ర్వ హించిన ట్లు వారు తెలిపారు. గర్భిణీ స్త్రీలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు మింగి రక్త హీనత లేకుండా చూసుకో వాలని అంగన్ వాడి సూపర్ వైజర్ సుగుణ తెలిపారు. ఈ కార్యక్రమం లోముగ్గురు హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికీ తగు జాగ్రత్తలను తీసుకోవాలని వారు తెలిపారు. గర్భిణీ స్త్రీలు డాక్టర్ పర్యవేక్ష ణ లో ఉండాలని వైద్యాధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్స్ పుష్పాంజలి, ఆరోగ్య పర్యవేక్షకులు జాన్ విలియం, అంగన్ వాడి సూపర్ వైజర్ సుగుణ, అంగన్ వాడి టీచర్స్, గర్భిణీ స్త్రీలు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల బంద్ ప్రశాంతం

నందలూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించాలని రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు నందలూరు మండలంలోని నాయకులు ఉదయం 6 గంటల నుండి దుకాణాలను మూసివేయాలని తిరుగుతున్న నేపథ్యంలో వారిని ముందస్తుగా స్థానిక ఎస్ఐ అబ్దుల్ జహీర్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మండలంలోని ముఖ్యమైన నాయకులను హౌస్ అరెస్ట్ చేస్తూ రోడ్లపై తిరుగుతున్నవారిని స్టేషన్‌కు తరలించడం జరిగింది. దీనిపై టిడిపి నాయకులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై పోలీసులు దుందుడుకు చర్యకు పాల్పడ్డారని వారు అన్నారు. అధికారపార్టీ నాయకులు చేస్తున్న ఒత్తిడి మేరకే ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మేడా విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం అనేది శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే సహించేది లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు దేశంలోనే రాజకీయ నాయకుల్లో ఎంతో గొప్పపేరు ఉన్న వ్యక్తి అని, అటువంటి వ్యక్తి అభియోగాలు మోపి తప్పుడు కేసుల్లో ఆయనను జైలుకు పంపడం ఎంతవరకు సబబు అని అన్నారు.

# ఘనంగా ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

వీరబల్లి, సెప్టెంబరు 11,ప్రభాత వార్త:



మండల కేంద్రంలో సోమవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి. మిదున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో బాగంగా మండల కేంద్రంలో వైసిపి నాయకులు, మేనమామలైన మాజీ ఎంపిపి గాలివీటి. విజయభాస్కర రెడ్డి, ప్రస్తుత ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాధరెడ్డి, ఎంపీ బావమరిది రాజంపేట నియోజక వర్గ వైసిపి నాయకుడు గాలివీటి. విజయ సాగర్‌రెడ్డిల ఆద్వర్యంలోవారి స్వగృహంలో కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వైసిపి నాయకులు నాగిరెడ్డి, అమర్‌నాధరెడ్డి, సుబ్బరామరాజు, శ్రీరాములురెడ్డి పాల్గొన్నారు.

# మిథున్‌రెడ్డి బర్తడే వేడుకల్లో మేడా, ఆకేపాటి, పోలా

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను రాజంపేటలో వైసిపి నేతలు ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మిథున్‌రెడ్డి పుట్టినరోజును పురష్కరించుకుని కేక్‌ను కట్‌చేసి సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు మున్సిపల్ కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పాతబస్టాండులో అన్నదాన కార్యక్రమాన్ని కేక్ కట్‌చేసి జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డిలు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పా ఎల్లారెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, పసుపులేటి సుధాకర్, వడ్డె రమణ, కృష్ణారావు, కటారు చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ కూండ్ల వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రాముయాదవ్, రామ్‌నగర్ శ్రీను, వెలగచర్ల గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు

పీలేరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః



తెదేపా జాతీయ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు రిమాండును నిరసిస్తూ చేపట్టిన కార్యకర్తల్ని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక తెదేపా కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వచ్చే క్రమంలో తిరుపతి రోడ్డు మార్గంలో పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్రమ అరెస్టులు ఆపాలి, సైకో ప్రభుత్వం పోవాలి, సైకిల్ ప్రభుత్వం రావాలి అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెదేపా అనుకూలంగా నినాదాలు చేశారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెదేపా మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా నాయకులకు సంఘీభావం మద్దతు తెలిపారు. ఎమ్మార్పీయస్ రాష్ట్ర కమిటీ సర్కులర్ విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా పీలేరులోని ఎమ్మార్పీయస్ నాయకులు, అనుబంధ సంఘం ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్‌తో పాటు తెదేపా నిరసనకు సంఘీభావం తెలిపారు. పోలీసుల అదుపులో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, కొత్తపల్లె శ్రీనాథ్‌రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర,(సాపలసూరి) దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఫైరోజ్, నగిరిమడుగు సుభాష్, మిట్టమీద శివ, రెడ్డి ముని, రహంతుల్లా, సోనీబాషా, హేమంత్, సందీప్, నాగేంద్ర, ఫైరోజ్, ఖాదర్, శ్రీకాంత్, అబీద్, అలీ, శ్రీనివాసులను అరెస్టుచేశారు.

# ప్రసవ ప్రణాళికతో తల్లి బిడ్డ క్షేమం

పీలేరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్తః



గర్భిణీ కాలంలో తల్లి తీసుకునే మేలైన ఆరోగ్య జాగ్రత్తలతో తల్లి బిడ్డ క్షేమదాయకమే కాకుండా మాత శిశు మరణాలకు అడ్డుకట్ట వేయవచ్చుని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. సోమవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలోని ముదుపులవేముల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మాత శిశు సంక్షేమం ఆవశ్యకత అంశంపై గర్భిణీ స్త్రీలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భినీ స్త్రీ, ప్రసవ ప్రణాళిక తమ కుటుంబ సభ్యులతో చర్చించుకోవాలి, ప్రణాళికాబద్ధంగా డాక్టర్లతో తరచు ఆరోగ్య పరీక్షలు చేసుకుని వారి సలహాలు సూచనలు పాటించాలన్నారు. గర్భిణీలకు తగినంత రక్త పుష్టి, మానసిక స్థితి బాగున్నప్పుడు ఆప్రభావం పుట్టబోయే బిడ్డలపై మేలైన తెలివితేటలు, సామాజిక సహ కలిగి ఉంటారన్నారు. హెల్త్‌ఎడ్యుకేటర్ కొండయ్య, వసుందర, నాగముత్యం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రాయచోటి,సప్టంబర్11,ప్రభాత వార్త:

అన్నమయ్య జిల్లా ఏపిసియస్‌యఫ్ ఆద్వర్యంలో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కావునా రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం స్పందన రోజున స్టాల్ పెట్టడం జరుగుతుందని దాదాపు 18 రకాల నుండి 25 కరాల వరకు ఉత్పత్తులు 2 క్వింటాళ్ల నుండి 3క్వింటాళ్ల వరకు అమ్మకం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామక్రిష్ణ రాజు, రైతులు పాల్గొన్నారు.